ప్రజాశక్తి

గురువారం 9 మార్చి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





సచివాలయ ఉద్యోగులకు

రెగ్యులర్ టైంస్కేల్ ప్రకటించాలి

పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అందరికీ సర్వీస్ రూల్స్ ప్రకటించి, రెగ్యులర్ టైంస్కేల్ ఇవ్వాలని పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపెయిన్‌లో ఉంటూ ఆన్‌లైన్ ద్వారా ఆయన బుధవారం మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినా రెగ్యులర్ టైంస్కేల్ ఇవ్వకపోవడాన్ని ఖండిస్తున్నట్లు ప్రకటించారు. రెండు సంవత్సరాలు ప్రొబేషనరీ కాలంలో రెండు ఇంక్రిమెంట్‌లు ఇవ్వకుండా నేరుగా మినిమం బేసిక్ ఇచ్చి ఆర్థిక నష్టం చెయ్యడం సరికాదన్నారు. సచివాలయ ఉద్యోగులకు పదోన్నతి ఛానెల్ ఏమిటో స్పష్టత లేదని, జూనియర్ లైన్‌మెన్ విధులు, సమయపాలన విషయంలో స్పష్టత లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామ సర్వేయర్లతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లలో ప్రమోషన్ ఛానెల్ ఏమిటో ఎవరికీ తెలియదన్నారు. వార్డు శానిటరీ సెక్రటరీలకు నిర్దిష్ట పనివేళలు ప్రకటించాలని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వం తనలో విలీనం చేసిన తరువాత తాము దారుణంగా నష్టపోయినట్లు వాపోతున్నారని పేర్కొన్నారు. 2017 నుండి పిఆర్‌సి అరియర్స్ రాలేదని, ఓటితో సహా అలవెన్స్‌లు అన్నీ ఆపివేశారన్నారు. సంపాదిత సెలవులు లేవని, యూనిఫాం లేదన్నారు. అనారోగ్యానికి గురైన వారికి గతంలో ఆసుపత్రి ఖర్చులు మొత్తం కార్పొరేషన్ చెల్లించేదని, ఉద్యోగులు వాటిని కోల్పోయారని చెప్పారు. యస్‌ఎస్‌ఎలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు సిఆర్‌పిలు, అకౌంటెంట్‌లు, యంఐసిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఈఆర్‌టి టీచర్లు, క్రాఫ్ట్, పిఈటి టీచర్లకు జీతాలు పెంచాలన్నారు. వార్డు వాలంటీర్ల సాధికారికత ఏమిటో చెప్పమని ఇటీవల హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో ఈ రోజు వారి మనుగడ ప్రశ్నార్థకమైందన్నారు. ప్రభుత్వానికి వారిపట్ల చిత్తశుద్ధి ఉంటే వారికి నిర్ధిష్టమైన పని గంటలు, పని విధానం కేటాయించి సర్వీస్ రూల్స్ ప్రకటించాలన్నారు. ▶ 2లో



మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలపై

గందరగోళం!

- ఇప్పటికీ వెలుగుచూస్తున్న బోగస్ ఓట్లు
- పాలకపక్ష నేతలకు అధికారులు లొంగిన ఫలితమే..
- ప్రైవేటు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని..అక్రమాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల జాబితాలే సక్రమంగా లేవని తేలిపోతోంది. రోజుకోచోట బోగస్ ఓట్లు జాబితాల్లో వెలుగుచూస్తున్నాయి. మరోవైపు పోలింగు సమయం దగ్గరకొస్తోంది. వీటిపై అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు. కొందరికి అర్హత ఉన్నా తిరస్కరించారు. ఓటు కోసం పెట్టుకున్న దరఖాస్తులను పెద్దఎత్తున తిరస్కరించిన అధికారులు.. కారణంలో బల్క్‌గా వచ్చాయని చూపారు. ఎవరు పెద్దఎత్తున దరఖాస్తులు ఇచ్చారు? ఎవరిచ్చినవి ఆమోదించారు? ఎవరు ఇచ్చినవి తిరస్కరించారనేదీ స్పష్టంగా తేలిపోయింది. అంత నిష్పక్షపాతంగా జాబితాలు తయారుచేస్తే ఇప్పటికీ బోగస్‌ఓట్లు ఎందుకు వెలుగుచూస్తున్నాయో అధికారులే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.



శింగరాయకొండలో ఓ ప్రైవేటు విద్యా సంస్థలో 35 బోగస్ ఓట్లు చేర్చారు. వీటిని గుర్తుపట్టకుండా అనేక ప్రాంతాల్లో చేర్చారు. ఇవి ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. ఈ సారి ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే వారిని భారీగా చేర్చారు. ఇక్కడ నుంచే అక్రమాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు ఏ విధంగానూ ప్రలోభాలకు లొంగరనే భావనతో ప్రైవేటు టీచర్లకూ ఓటు హక్కు కల్పించారు. ప్రైవేటు టీచర్లకు ఏమైనా విధివిధానాలు ప్రకటించారా? అంటే ఏమీ లేదు. యజమానుల ఒత్తిళ్ల మేరకు ఓటేయాలనే ఆలోచన పెంచుతున్నారు. కొందరు పాలకపక్ష నేతలు కనుసన్నల్లో ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు తెరచాటున వ్యవహారాలు నడుపుతున్నారు. ముందుగానే పథకం ప్రకారం ఓట్లు చేర్చారు. అధికారులకు ఇచ్చిన ఆదేశాల మేరకు వీటిని జాబితాల్లో చేర్చారు. ఇదంతా వ్యూహాత్మకంగానే అధికారులకు తెలిసే జరిగింది. ఇప్పుడు విచారించేకొద్దీ ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. జాబితాలను పరిశీలిస్తే అనేక చోట్ల ఈ తరహాలోనే బోగస్ ఓట్లు ఉంటాయని చెబుతున్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితాలోనే కాకుండా ఉపాధ్యాయ ఓటర్ల జాబితాలోనూ బోగస్ ఓట్లు రావడం ఆందోళన కలిగిస్తోంది. పరిస్థితులు చూస్తే పాలకపక్ష నేతలు ఏదోరకంగా ఎమ్మెల్సీని గెలవాలన్నదే కనిపిస్తోంది. అవసరమైన అన్ని అడ్డదారులూ తొక్కడానికి సిద్ధంగానే ఉన్నారు. వీరికి ఓటర్లను ఆకర్షించేందుకు, వారి కోసం చేసే పనులతో కూడిన డిమాండ్లు ఏమీ లేవు. ఏకైక మార్గం ప్రలోభాలే.. అందుకే అధికారంతో పాటు డబ్బును నమ్ముకున్నారు. కొనడానికి కొందరిని ఎంచుకున్నారు. వేతనాలు తక్కువగా ఉన్నవారిని ఎంచుకున్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ఓటును నోటుతో కొంటున్నారు. ఈ పాటికే ఈ వ్యవ హారాలు మొదలుపెట్టారు. ఈ రోజు ▶ 2లో

ఆగని రేషన్ దందా

- అధికారం అండగా యథేచ్ఛగా అక్రమ రవాణా
- అక్రమార్కుల మధ్య నెలకొన్న విబేధాలతోనే పట్టుబడుతున్న వైనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అధికారం అండగా బాపట్ల జిల్లాలో పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ దందా కొనసాగుతోంది. రేషన్ బియ్యం అక్రమదందాలో ఆరితేరిన వారి మధ్య తలెత్తుతున్న విభేదాల కారణంగానే పక్కదారి పడుతున్న పేదల బియ్యం అరకొరగా అధికారులకు పట్టుబడుతోంది. చీరాల, పర్చూరు ప్రాంతాల్లో ఇటీవల వరుస దాడులు జరగడానికి కారణం బియ్యం అక్రమ వ్యాపారంలో ఉన్న వారి మధ్య తలెత్తిన విభేధాలే.. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంలో తమ ప్రత్యర్థులుగా ఉన్న వారు బియ్యం లోడ్ ఎత్తిన వెంటనే అధికారులకు ఈ విషయం చేరవేయడంతో వారు దారి కాసి.. లారీల్లో వెళుతున్న బియ్యంను పట్టుకుంటున్నారు. ఒక గ్రూపు వారు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు తెలియజేస్తుంటే, మరొక గ్రూపు వారు విజిలెన్స్ అధికారులకు, సివిల్ సప్లయ్ అధికారులకు తెలియజేస్తున్నారు. అధికారులు కూడా తమకు సమాచారం వచ్చిన సందర్భాల్లో మాత్రమే నామమాత్రపు తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భాల్లో కూడా అధికార పార్టీ నేతల నుంచి ఒత్తిడి వస్తే సాధారణ కేసులు పెట్టడం, దొరికిన సరుకును తక్కువగా చూపించడం చేస్తున్నారు.



మిల్లులో పట్టుబడిన పేదల బియ్యం (ఫైల్)

స్వర్ణలో ఇప్పటికి మూడు సార్లు..

కారంచేడు మండలంలోని స్వర్ణ గ్రామంలో ఉన్న రైస్ మిల్లులో గతేడాది రెండు సార్లు విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. వందలకొద్దీ బస్తాల రేషన్‌బియ్యం పట్టుబడింది. నామమాత్రపు కేసులతో కార్యక్రమం ముగించారు. సోమవారం జరిగిన దాడుల్లో కూడా దాదాపు రెండు వేల బస్తాలకు పైగా అక్కడ రేషన్ బియ్యం పట్టుబడినట్లు తెలుస్తోంది. కానీ పై నుంచి వచ్చిన ఒత్తిడి వల్ల సదరు మిల్లులో అక్రమంగా నిలువ ఉంచిన 605 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా మిల్లుల్లో రేషన్ బియ్యం రీసైకిలింగ్ పనిని రాత్రి పూట చేస్తారు. కానీ అధికారం అండ ఉన్న స్వర్ణ లాంటి మిల్లుల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమ దందా సాగిస్తున్నారు. అధికారం అండగా ఉన్నా ఇలాంటి విజిలెన్స్ దాడులు జరగడానికి కారణం అక్రమార్కుల మధ్య తలెత్తున్న విభేదాలే.. పర్చూరు నియోజకవర్గంలో మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా గతంలో ఈ వ్యాపారం చేసిన వారు వేరే గ్రూపుగా ఉంటున్నారు. గతంలో స్వర్ణలో కాకుండా మరో రెండు, మూడు మిల్లుల ద్వారా వేరే గ్రూపుల వారు అధికారం అండగానే రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరిపించి వ్యాపారం చేశారు. ఇప్పుడు వారు అక్కడ అధికారం చేలాయిస్తున్న నేతకు దూరంగా ఉన్నారు. దీంతో వారికి సంబంధించిన మిల్లులకు హుకుం జారీ చేసి.. వారు సదరు వ్యాపారాన్ని నిలువరించారు. స్వర్ణ మిల్లు ద్వారానే పెద్దఎత్తున రేషన్‌బియ్యం దందా జరుగుతోంది. పర్చూరులో ప్రతిపక్ష పాత్రలో ఉన్న అధికార పార్టీ నేతలు దీన్ని సహించలేక ఉన్నతాధికారులకు వరుస ఫిర్యాదులు చేయడంతో విజిలెన్స్ అధికారులు దాడులు జరిపారు. అయినా దొరికిన సరుకును తక్కువగా చూపించి నామమాత్రపు కేసులతో మమ అనిపించారు. రేషన్ బియ్యం ▶ 2లో

మహిళలపై

తాలిబన్ల తరహా ఆధిపత్యం

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

4లో ▶

బండరాయి పడి..

'వెలిగొండ' కార్మికుడు మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

బండ రాయి పడి వెలిగొండ ప్రాజెక్టు కార్మికుడు మృతిచెందిన ఘటన దోర్నాలలోని ప్రాజెక్టు వద్ద బుధవారం వెలుగుచూసింది. దోర్నాల మండలంలోని నిర్మాణంలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టులో రెండో టన్నెల్‌లో పని చేస్తున్న బీహార్ రాష్ట్రం, రాయిపూర్ జిల్లా, మోట్లేజ్ గ్రామానికి చెందిన కార్మికుడు ఆబీద్ హుస్సేన్(22) మంగళవారం సాయంత్రం సొరంగం వద్ద తవ్వుతున్నాడు. పై నుంచి బండరాయి పడటంతో.. తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన కార్మికుడిని హుటాహుటిన మార్కాపురం వంద పడకల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. వెలుగొండ ప్రాజెక్టులో పనులు చేసేందుకు బీహార్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు చెందిన 300 మంది కార్మికులు వచ్చారు. వాస్తవానికి యంత్రాలతో పనులు చేయాల్సి ఉండగా కార్మికులతో పని చేయిస్తుండడంతో ప్రమాదం జరిగి మృతిచెందాడు. గతంలో కూడా ఇలాగే పలువురు కార్మికులు మృతి చెందగా బయటికి పొక్కకుండా కాంట్రాక్టర్ జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. మృతి చెందిన అబీద్ హుస్సేన్ అనే కార్మికుడికి రూ. 50 లక్షలు నష్టపరిహారం అందించి, ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న కార్మికులందరికీ ప్రమాద భద్రత కల్పించాలని కోరారు.



మృతిచెందిన అబీద్ హుస్సేన్

జలకళ లేనట్లేనా..!

- బోర్లు వేసి మోటార్లు, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వని వైనం
- రైతులకు తప్పని ఇబ్బందులు



ప్రజాశక్తి-త్రిపురాంతకం

రైతు పక్షపాతినని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రెండు ఎకరాల పైబడిన చిన్నకారు రైతులకు సాగు నీరు అందించే లక్ష్యంతో ప్రతి రైతుకు ఉచితంగా బోరు వేసి మోటారు బిగించి విద్యుత్ కనెక్షన్ ఇచ్చి వ్యవసాయ భూమికి నీరు అందించేందుకు అందించేందుకుగాను వైఎస్ఆర్ జలకళ పథకాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 200 బోర్లు వేశారు. మోటారు బిగించి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించకపోవడంతో జలకళ కల తప్పింది. సాగర్ కెనాలకు ఎగువ ఉన్న చెర్లోపల్లి, లేళ్లపల్లి, మిట్టపాలెం, రామసముద్రం, దువ్వలి తదితర గ్రామాలలో చేతికొచ్చిన మిరప పంట ఎండిపోతున్నాయి. దీంతో రైతులు ట్యాంకర్లతో నీరు కొనుగోలు పంటలను రక్షించుకోవడానికి నానా అవస్థలు పడుతున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బోర్లకు మోటార్లు బిగించి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



వేలం పాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

వల్లూరమ్మ దేవస్థానం ఆదాయం రూ.10.96 లక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని శ్రీ వల్లూరమ్మ దేవస్థానంలో వివిధ విభాగాలకు నిర్వహించిన వేలం పాటలలో ఆలయానికి రూ.10.96 లక్షల ఆదాయం సమకూరినట్లు కార్య నిర్వహణాధికారి బద్దెపురి రమేష్ తెలిపారు. ఆలయంలో ఏడాది పాటు కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కుకు రూ.8.01లక్షలు, తలనీలాల ప్రోగుకు రూ 2.69 లక్షలు, కొత్త కాంప్లెక్స్ లో 5, 6 నెంబర్ల షాపులకు అద్దె రూపంలో రూ. 26,500 కలిపి మొత్తం రూ.10,96,500 ఆదాయం రూపంలో సమకూరినట్లు ఆయన తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ కాలే శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ వర్తించదా..!

అర్ధవీడు : మండల పరిధిలోని సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గహసారధులకు మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లు బుధవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు చేతుల మీదుగా ఈ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులోఉన్నప్పుడు కిట్లు పంపిణీ చేయడం ఏమిటని, వీరికి ఎన్నికల కోడ్ వర్తించదా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

నేడు మండల సమావేశం

కొండపి ఎంపిపి కె.స్వప్నకుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బ్రహ్మయ్య తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

వైసిపి అక్రమాలను అరికట్టాలి

ప్రజాశక్తి- కంభంరూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి నాయకులు అక్రమాలకు పాల్పడతున్నట్లు ఉద్యోగ,కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు తోట తిరుపతిరావు, ఎంఎస్‌బేగ్, రైతు సంఘం జిల్లానాయకుడు గాలి వెంకటరామిరెడ్డి ఆరోపించారు. వారి అక్రమాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. కంభం పట్టణంలో కొన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ కాలేజీల్లో ఓటుకు రూ. 5వేలు ఇస్తామంటూ టీచర్లతో బేరాలు సాగిస్తున్నట్లు తెలిపారు. వద్దంటే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు సచివాలయ కన్వీనర్లు, గహ సారధులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఓట్లను అభ్యర్థించినట్లు ఆరోపించారు. కుటిల యత్నాలు, కుతంత్రాలతో ఏదో విధంగా గెలవాలని ప్రయత్నం చేస్తున్న రాజకీయ నాయకుల చర్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఎన్నికల కమిషన్ స్పందించి వైసిపి అక్రమాలను అరికట్టాలని కోరారు. గ్రాడ్యుయేట్, టీచర్ల ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చైతన్యవంతంగా ఆలోచించి, ఉద్యోగ కార్మిక సమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

In the Court of the IIIrd Addl. District Judge : Nellore

A.S.No. 192 / 2018

Devisetty Lakshmi Narayana - Appellant

Vs

1. **Devesetty Kuppuswamy**
and others - Respondents

Notice

To,

R5. Thota Hemamalini, W/o **T. Murali,** R/o Opp: to Kalaniketan, Datta Sai Apartment, Back side of Saibaba Temple, lawyerspet, Ongole, Prakasam District.

పై నెంబరు కేసులో అప్పిలెంట్ మీ మీద పై వారి కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీకు నోటీసు నిమిత్తం **తే23-03-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి. జ్ఞానప్రసూనాంబ, బి.ఎస్.సి., బి.ఎల్.,
ఆర్. అయ్యప్పరెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
అప్పిలెంట్ తరపు న్యాయవాదులు, నెల్లూరు.

మహారాజశ్రీ బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO:32/2018
EP NO:2/2019

Bitween
Kunapa Reddy Sree Ramanjaneyulu,
S/o Subba Rao,Retired Teacher,
R/o Bapatla (Post),Bapatla (Dst) ..DHR

V/s

Kambhampati Venkata Rama Gopala Sarma,S/0 Rama Chandra Sastry.
aged 61Years ,Retired Lecturer,
Bapatla (post), Bapatla (Dt)) ......JDr

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీ కోర్టు వారు ది: 29-3-2023 వతేదిన ఉదయము 10-30గం.లు మొదలుసాయంత్రము 5-00 గంటల లోపు కోర్టు ఆవరణలో బహిరంగవేలం వేయుదురు. ఆసక్తిగల వారు వేలం పాటలోపాల్గోని పాడుకోగలరు.

షెడ్యూలు :

Narasaraopet Registration District-Bapatia Sub District-West Bapatla Village -West Block No. 3- Bapatla Municipality-Vijayalakshmipuram-S. Nos.79/2 and 79/4- an extent of 294 square yards of site and 800 square feet RCC House therein bearing Door No. 3-3-384-bounded by:
East: Property of Prayaga Satyavathi-41 feet.
South: Property of Goli Venkata Subrahmanyam Sarma-62-6 feet.
West: 33 feet width Road -40-6 feet.
North: AndukuriRambabu etc, -67 feet.
DHR Value RS:5,00,000/-
AminValueRS:50,00,000/-

వేలం వాయిదా తేది : 29-3-2023.
Further Hearing : 6-4-2023.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
దుద్దుకూరి శ్రీరామమూర్తి,
DHr తరుపు న్యాయవాది.
పటేల్ నగర్,బాపట్ల.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారికోర్టులో

I.A.No. 401 / 2020
A.S.No. 41 / 2018

వలేటి వెంకట సాంబశివ శ్రీక్రిష్ణ
వగైరా - పిటిషనర్లు / అప్పిలెంట్లు

As

సంగటి కోటిలింగం
వగైరా - రెస్పాండెంట్లు / రెస్పాండెంట్లు

To,

అలికాపల్లి సుశీల, W/o **వెంకటేశ్వర్లు,** D/o లేట్ సంగటి కోటిలింగం, హిందు, వ్యవసాయం, వయస్సు షుమారు 37 సంవత్సరాలు, నేరేడుపల్లి గ్రామం, పి.సి.పల్లి (పెద్దచెర్లోపల్లి) మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పీలులోని మొదటి రెస్పాండెంటు అప్పీలు పెండింగులో ఉండగా చనిపోయినందున, సదరు మొదటి రెస్పాండెంటుకు మీరు కూడా ఒక వారసురాలుగా ఉన్నందున మొదటి రెస్పాండెంటు వారసులలో ఒక్కరిగా మిమ్ములను కూడా పై అప్పీలులో ఒక పార్టీగా చేర్చమని పిటిషనర్లు పిటిషను దాఖలు పరచగా అందులో మీకుగల ఆక్షేపణలు కొరకు పై కోర్టు వారు మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించినను జారీ కానందున మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని సదరు కేసును **తే15-3-2023ది** నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 15-3-2023 న ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరుపడి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై వాజ్యమును మీ పరోక్షమున తీర్మానించదరని ఇందు మూలంగా మీకు తెలియజేడమైనది.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
షేక్. మస్తాన్‌వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాది, కందుకూరు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలపై గందరగోళం!

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలకు పాఠాలు చెప్పే ప్రైవేటు అధ్యాపకులూ ఆలోచించాలి. ఓటును నోటుకు అమ్ముకున్నాక విద్యార్థులకు ఏ తరహా సంకేతాలు ఇస్తున్నామనేదీ చూడాలి. సమాజానికి ఎటువంటి సంకేతాలు వెళతాయనేదీ పరిశీలించాలి. ఇప్పటికే వారిపైనే చర్చ సాగుతోంది. విద్యార్థులపైనా ఈ ప్రభావం పడితే రేపు పాఠాల్లో ఎన్నికలు, ప్రజాస్వామ్యం అనే అధ్యాయం వచ్చినప్పుడు ఏమి చెబుతామనేదీ ఆలోచించాలి. ఇక బోగస్ ఓటర్ల వ్యవహారం ఆందోళన కలిగిస్తోంది. వీటిపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి. పరిశీలకులు ఉన్నా ఫలితం లేదు. అధికారులు ఏ ఒక్క ఫిర్యాదుపైనా విచారణ జరిపినట్లు కనిపించడం లేదు. కేంద్రాల్లో అభ్యంతరాలు వస్తే ఉద్రిక్తతలు తప్పేలా లేవు. మరోవైపు ఈ సారి రెండు పార్టీలు రాజకీయంగా వీటిని మార్చేశాయి. ప్రతిష్టకు పోయారు. ఉద్యోగులు తరపున ఎవరూ మాట్లాడకూడదనే భావన తెచ్చారు. పిఆర్‌సి పోరాటంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల పాత్రే ఇప్పుడు ప్రభుత్వానికి గుర్తుకువస్తోంది. ఏదేమైనా సాధారణ ఎన్నికలు మాదిరిగానే ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీలు మార్చేస్తున్నాయి. ఓటర్ల నిర్ణయమే కీలకం కానుంది.

సచివాలయ ఉద్యోగులకు రెగ్యులర్ టైంస్కేల్ ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

రూ.5 వేలు గౌరవభృతితో ఒక కుటుంబం గడిచే రోజులు కాదని, ఉన్నత విద్యావంతులు కూడా ఉద్యోగాలు లేక ప్రస్తుతం వాలంటీర్లుగా పనిచేస్తున్నారన్నారు. వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు వారికి కనీస వేతనం చెల్లించాలన్నారు. గ్రాడ్యుయేట్‌లు అందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని, మీ సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఆగని రేషన్ దందా

(మొదటిపేజీ తరువాయి)

అక్రమార్కులపై పీడీ చట్టం ప్రయోగిస్తాం అని చెప్పడమే తప్ప ఎక్కడా అమలుకాలేదు.
చీరాల, వేటపాలెం పోలీస్‌స్టేషన్ల పరిధిలో గత వారం రోజుల్లో పోలీసులు, సివిల్ సప్లయ్స్ అధికారులు దాడులు జరిపి రేషన్ బియ్యం తరలిస్తున్న లారీలను, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి వచ్చిన సమాచారం మేరకు పట్టణంలోని రేషన్ షాపులపై దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మినీ వ్యానుల్లో రేషన్ బియ్యం తరలి వెళుతున్న విషయాన్ని ఇదే వ్యాపారంలో ఉన్న ప్రత్యర్థులే అధికారులకు పక్కా సమాచారం ఇచ్చారు. చీరాలలో కూడా అధికారం అండగా ఉన్నవారు , ఎప్పటి నుంచే ఈ వ్యాపారంలో ఉన్న వారి మధ్య నెలకొన్న పోటీ కారణంగా రేషన్ బియ్యం పట్టుపడుతున్నాయి.

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA. 286/18
IA 285/18
IN
OS 87/18

శ్రీరామలింగేశ్వర స్వామి టెంపుల్ మడనూరు గ్రామం రిప్రజెంటెడ్ బైఇట్స్ EO **..వాది/ పిటిషనర్**

మరియు

1. వాకా చంద్రశేఖరరెడ్డి (died)

...ప్రతివాదులు/ రెస్పాండెంట్స్

To

2. వాకా విజయలక్ష్మి W/o లేటు చంద్రశేఖరరెడ్డి వయస్సు 53House D. NO-18-119 M.నిడమనూరు గ్రామం, టంగుటూరు మండలం ప్రకాశం జిల్లా
3. వాక భార్గవి డాటర్ ఆఫ్ లేటు చంద్రశేఖరరెడ్డి హిందు షుమారు 35 సం.ల వయసు D.NO.18-119 M. నిడమనూరు టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా
4. వాకా హరీష్ రెడ్డి S/o లేటు చంద్రశేఖర్ రెడ్డి హిందూ వయస్సు **35 DoorNO 18-119.** M.నిడమనూరు, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాకా చంద్రశేఖరరెడ్డి ప్రతివాదిగా ఉండి అతను. చని పోయినందున అతనికి మిరు వారసులైనందున మీకు ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా. తేది. 15-3-2023 న అయి వున్నది. కావున ఆరోజు ఉదయం 10:30 మీరు స్వయంగా కాని లాయర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు లెని యెడల మి పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 08.03.2023 ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
అడ్వకేట్, ఒంగోలు

శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం

పెదరావూరు(గ్రా),తెనాలి(మం),గుంటూరు జిల్లా.

'ఇ' ప్రొక్యూర్ మెంట్ టెండరు ప్రకటన.

శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం నకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల కొరకు టెండరు ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి,
శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం, పెదరావూరు (గ్రా),
తెనాలి (మం), గుంటూరు జిల్లా.

రాక్షస పాలనను అంతమొందించేందుకు..

మహిళలు నడుం బిగించాలి

మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించేందుకు మహిళలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గానికి చెందిన మహిళా ప్రతినిధులతో కనెక్ట్ సిబిఎన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా డ్వాక్రా గ్రూపుల వ్యవస్థను టిడిపి హయాంలోనే ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తద్వారా మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించారని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, రాజకీయ రంగంలో మహిళలకు ప్రవేశం కల్పించి అనేకమైన ఉన్నత పదవులను వారికి కేటాయించి అత్యున్నతమైన స్పీకర్ పదవిని కూడా మహిళలకు టిడిపి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికలలో మహిళలు టిడిపికి అండగా నిలిచి చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న తెలుగు మహిళా నాయకులు, చిత్రంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మహిళల గురించి మాట్లాడే హక్కు జగన్‌రెడ్డికి లేదు

ఆస్తిహక్కు చట్టానికి తూట్లు పొడవడం దుర్మార్గం


తెలుగు మహిళా నాయకులు

ప్రజాశక్తి-అద్దంకి

ఎన్‌టిఆర్ ప్రవేశపెట్టిన ఆస్తి హక్కు చట్టానికి తూట్లు పొడిచిన సిఎం జగన్మోహన్ రెడ్డికి మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని తెలుగు మహిళా నాయకులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు జరిగిన సీబీన్ కనెక్ట్ జూమ్ కాన్ఫరెన్స్‌లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ మహిళా భద్రత పట్టని జగన్‌కు మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. దశాబ్దాల అణిచివేతపై అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న మహిళా దినోత్సవ మూలాలు జగన్మోహన్‌రెడ్డి అసమర్థ పాలన, ఉదాసీన వైఖరితో కనుమరుగవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్లలో మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, మహిళా భద్రతను గాలికొదిలేసిన ముఖ్యమంత్రి జగన్‌కు మహిళల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేసిన జగన్‌కు మహిళల పేరు ఉచ్ఛరించే అర్హత లేదని అన్నారు. సీఎం నివసించే తాడేపల్లిలో వరుస అత్యాచారాలు జరుగు తున్నా, గంజాయి యథేచ్ఛగా లభిస్తున్నా తనకేం పట్టనట్టు వ్యవహరించడం మహిళా రక్షణపై జగన్‌రెడ్డి చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. మహిళలపై నేరాలు దేశంలో 3వ వంతు మన ఏపీలోనే జరగడం ప్రభుత్వ శాంతిభద్రతల వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. దిశ చట్టం, దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్ అంటూ ప్రచారార్భాటం చేస్తున్న ముఖ్య మంత్రి ఆచరణలో ఒక్క ఆడబిడ్డను కూడా కిరాతకుల నుంచి కాపాడలేదని పరిస్థితి ఏర్పడిందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబ నకు చంద్రబాబు గారు స్థాపించిన డ్వాక్రా సంఘాలను జగన్‌రెడ్డి తన చేతకాని పాలనతో ప్రశ్నార్థకం చేశాడు. అభయహస్తం నిధులను కొల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసి రకం మద్యంతో మహిళల మాంగల్యాలు మంట గలిపిన వైసిపికి.. మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. నాలుగేళ్లుగా పెళ్లికానుకలకు ఎగనామం పెట్టారని అన్నారు. నిత్యావసర ధరలు పెంచారు. పన్నుల మోతతో మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వేశారు. చెల్లెలు డాక్టర్ సునీతకే రక్షణ కల్పించలేని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏం రక్షణ కల్పిస్తాడని ప్రశ్నించారు. మహిళల పట్ల జగన్‌రెడ్డిది మొసలి కన్నీరుగా అభివర్ణించారు. మహిళలను మోసం చేసిన జగన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో మహిళలందరూ ఏకమై తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నంగి మనోహరమ్మ, బాపట్ల పార్లమెంటు తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు నాగబోతు సుజాత, అద్దంకి పట్టణ మహిళా అధ్యక్షురాలు పిన్నింటి శ్రీదేవి, మహిళా కౌన్సిలర్లు, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అద్దంకిలో కేక్ కట్ చేస్తున్న తెలుగు మహిళలు



ప్రభుత్వ పథకాల పత్రం అందజేస్తున్న మంత్రి నాగార్జున

పెదపులివర్రులో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రభుత్వ పథకాల పత్రం అందజేసిన మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-భట్టిప్రోలు: మండలంలోని పెదపులివర్రు గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇప్పటి వరకు లబ్ధిపొందిన ప్రతి ఒక్కరికీ పత్రాలను అందజేశారు. ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డివి లలితకుమారి, సర్పంచ్ నీలా ఉషారాణి, నాయ కులు రమేష్, మల్లేశ్వరరావు, నీలా నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గుల్లపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మోపిదేవి

ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నాం: మోపిదేవి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండల పరిధిలోని గుల్లపల్లి గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా రావాల్సిన వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు తెలపగా వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మట్టి దివాకర్ రత్న ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు మర్రివాడ వెంకట పావని ప్రసాద్, మాజీ ఎంపీపీ చేన్ను కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చెన్ను శివ, ఎంపీడీవో బి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలు సకాలంలో అందించాలి: తహశీల్దారు

ప్రజాశక్తి-చీరాల

ప్రజలకు రెవెన్యూ సేవలను సకాలంలో అందించాలని తహశీల్దారు ప్రభాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని రెవెన్యూ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు, భూరి సర్వే స్పందన, ఈ క్రాఫ్ట్ నాలా కన్వర్షన్ పలు అంశాలపై ఆయన చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు పీకా సురేష్, వీఆర్వోలు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు ప్రభాకర్ రావు

కారు బైక్ ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

కారు బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాపట్ల కంకటపాలెం మార్గమధ్యంలో బుధ వారం జరిగింది. ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న తమ్మిశెట్టి నాగేశ్వరరావు(62) అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి బాపట్ల రూరల్ ఎస్ఐ వెంకటప్రసాద్ చేరుకున్నారు. ప్రమాదం జరగటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన కారు, బైకు పొలాల్లోకి దూసు కెళ్లాయి. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



బోల్తా పడిన కారు, బైకు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి

ప్రజాశక్తి-దర్శి: విద్యుత్‌షాక్‌తో యువ రైతు మృతిచెందిన ఘటన దర్శి మండలంలోని వెంకటాచలం పంచాయతీ, అబ్బాయి పాలెంలో బుధవారం జరిగింది. అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన కిష్టిపాటి శ్రీనివాసరెడ్డి(25) తన పొలంలో మిరపతోటకు నీరు పెట్టేందుకు కరెంట్ బాక్సును తెరిచి స్విచ్ వేయడానికి ప్రయత్నించగా విద్యుత్‌షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మార్కెట్ వద్ద ప్రధాన రహదారిలో తెగిన విద్యుత్ తీగ

జేసీబీ తగిలి తెగిపడిన విద్యుత్ తీగ

ప్రజాశక్తి-చీరాల: జెసిబిని తీసుకు వెళుతున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ తీగ ప్రధాన రహదారిపై తెగిపడిన సంఘటన బుధవారం పట్టణం లోని నెహ్రూ కూరగాయ ల మార్కెట్ వద్ద జరిగింది. స్థానికుల కథనం మేరకు పట్టణంలో నుంచి సాల్మన్ సెంటర్ వైపు జెసిబితో వెళుతున్న లారీ ఎత్తుగా ఉండటంతో విద్యుత్ తీగలకు వేగంగా తగిలింది. దీంతో ఒక్కసారిగా తీగలు తెగి కిందపడ్డాయి. అయితే పవర్ ట్రిప్ కావడంతో ఎవ్వరికీ ప్రమాదం సంభవించలేదు. లారీ డ్రైవర్ కర్రల సాయంతో తీగలు తప్పించుకుని అక్కడ నుంచి వెళ్లిపోయాడు.

మిరపకాయలు దొంగిలించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని చౌటపల్లె గ్రామానికి చెందిన రైతు మాలపాటి వెంకటరమణయ్యకు చెందిన పొలంలో కోతకోసి ట్రక్‌లో ఉంచిన మిరపకాయలను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి దొంగిలించారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం బాధిత రైతు ఫిర్యాదు చేశారు. రెండు రోజులపాటు 58 మంది కూలీలతో కోత కోసిన సుమారు 5 క్వింటాళ్ల మిరపకాయలను దొంగిలించారని, వీటి విలువ లక్ష వరకు ఉంటుందని ఆయన తెలిపారు. దొంగిలించిన వారిని గుర్తించి తనకు న్యాయం చేయాలని రైతు మాలపాటి వెంకటరమణయ్య కోరారు.

మహిళలపై తాలిబన్ల తరహా ఆధిపత్యం

మనువాదం అమలుకు కేంద్ర ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ కుట్ర ● మహిళలు పోరాడాలి ● ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

ప్రజాశక్తి-చీరాల

మనువాదులు మహిళలపై తాలిబన్ల తరహా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్‌జిఒ భవన్‌లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా సంఘం రాష్ట్ర కార్యదర్శి రమాదేవి హాజరై మాట్లాడారు. స్త్రీలు చేస్తున్న పనికి ప్రభుత్వ రంగం మినహా మిగిలిన అన్ని రంగాలలో తక్కువ వేతనాలు అందిస్తున్నారని, 96 శాతం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ చర్యలను అమలు చేసి, భద్రత కల్పించి ఉపాధి పెంచాలని రమాదేవి డిమాండ్ చేశారు. సాంకేతిక నైపుణ్యంలోనూ వివిధ అంశాలను కనుగొనడంలో మహిళ లు వెనుకబడి ఉన్నారని, అటువంటి అంశాల్లో వారికి నైపుణ్యం అవసరం అని పురుషులతోపాటు స్త్రీలు కూడా నైపుణ్యాన్ని అలవర్చుకోగలిగితే ఆ దేశాలు అభివృద్ధి చెందుతాయని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని అన్నారు. భారతదేశంలో మహిళలపై తాలిబన్ల తరహా ఆధిపత్యం కొనసాగుతోందని, నేడు భారత దేశంలో గర్భస్థ శిశువులకే విద్య నేర్పిస్తాం అనే పేరిట గర్భిణులకు నీతి బోధలు చేసే ప్రయోగాన్ని కేంద్రం ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ కుట్రపూరితంగా ముందుకు తెచ్చాయని అన్నారు. మహిళలను అణిచివేస్తూ పురుషులకు స్త్రీలు లోబడి ఉండాలనే మనుధర్మ శాస్త్రాన్ని, సాంప్రదాయాన్ని కాపాడాలనే పేరుతో పురుషాధిపత్యాన్ని పెంచే భావజాలాన్ని అవలంబిస్తోందని అన్నారు. లైంగిక వేధింపులలోనూ, వరకట్న హత్యలు స్త్రీలవైపే వేలెత్తి చూపే పరిస్థితి ఉందని అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న పిల్లలను తల్లిదండ్రులే చంపే దుర్మార్గ పరిస్థితి కనిపిస్తుందని, ఈ నేపథ్యంలో విద్యారంగంలో కానీ, వ్యవస్థల్లో కానీ భారత రాజ్యాంగాన్ని నెలకొల్పాల్సిన ప్రభుత్వం దానికి భిన్నమైన విద్యా విధానాన్ని తీసుకురావటమే కాకుండా టెక్నాలజీ, ఇంగ్లీషు మీడియం పేరిట పిల్లల మనసులను కలుషితం చేస్తున్న వైఖరులు చేపట్టడం అందరికీ నష్టమని అన్నారు. ఉపాధ్యాయ, విద్యా రంగంలో పనిచేస్తున్న వారందరినీ ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళా లోకం పెద్దఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కారంచేడు మండల నాయకురాలు ఆర్ పద్మావతీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంజమ్మ, డి శ్రీలక్ష్మి, ఎం భారతి, భారతి దేవి, బి పద్మ, జ్యోతి, నాగమల్లేశ్వరావు, కుర్రా శ్రీను, బాబూరావు అనీల్, పలువురు యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్: విద్యతోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందని, సమాజాభివృద్ధిలో మహిళలే భావితరాలకు ఆదర్శప్రాయులని అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బాబులు నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయన్నారు. కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరూ సమానమేనని, సర్దుకుపోతేనే ఆ కుటుంబంలో సుఖ సంతోషాలతో వారి బిడ్డల భవిష్యత్తు కూడా బాగుంటుందని అన్నారు. మహిళలు తల్లిగా, చెల్లిగా, భార్యగా, కూతురుగా, ఇలా ఎన్నో గురుతరమైన బాధ్యత లను నెరవేరుస్తూ కుటుంబ అభివృద్ధిలోనూ, సమాజ ఆర్థిక అభివృద్ధిలోనూ తమవంతు భూమికను పోషిస్తున్నారని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి ప్రియదర్శిని మాట్లాడుతూ ఎన్నో రంగాలలో మహిళలు విశేషంగా రాణించి చరిత్రలో నిలిచిపోయారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. మహిళల స్వేచ్ఛను హరించే ఏ విధమైన చర్యలనూ ఉపేక్షించరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపి కుసుమలత, లాయర్లు షేక్ జచార్, గృహలక్ష్మి, కోటేశ్వరరావు, గ్రామ సర్పంచి బండారు వెంకాయమ్మ, గురవయ్య, ఏఎస్ఐ బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వీఆర్వో శ్రీనివాసరావు, మహిళా పోలీస్ ప్రవల్లిక, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

చెరుకుపల్లి: సమాజంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిదని, మహిళలందరినీ గౌరవించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రామణారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం గుల్లపల్లి కోటి సెంటర్ వినాయకుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ మోపిదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆధునిక కాలంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, వారి విలువలను గుర్తించి ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి పలు ప్రభుత్వ పథకాలను రూపొందిస్తున్నాయని అన్నారు. కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళల కృషి వెలకట్టలేనిదని, అందుకనే కుటుంబం మొత్తానికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వ పథకాలన్నీ ఎక్కువ శాతం మహిళలకు మంజూరు చేస్తున్నామని మోపిదేవి అన్నారు. అనంతరం గుల్లపల్లి సర్పంచ్ చెన్ను శివ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు రావూరి సునీత, మహిళ వాలంటీర్లు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అద్దంకి: స్థానిక చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బధిరుల ఆశ్రమ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహశీల్దారు సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా వున్న మహిళా సిబ్బందిని సత్కరించారు. అనంతరం భధిర విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుబ్బారెడ్డి విద్యార్థులతో ముచ్చటించి పాఠశాల పనితీరును పరిశీలించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు పూనూరి ఆరోగ్యం, మదర్ థెరిస్సా అధ్యక్షురాలు కొమ్ము సులోచన, ప్రిన్సిపాల్ సురేంద్ర, విఆర్ఒ, బాషా, సురేంద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సంతమాగులూరు: పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. బుధవారం మండలంలోని ఏల్చూరు సమీపంలో మిరప పొలంలోని మహిళా కూలీలతో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ సమాజంలో ఎవరైనా తప్పు చేస్తే అది తప్పు అని ఖండించగలిగే స్థాయికి మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు.

పర్చూరు: ఏపి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయోత్సవ సంబరాలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు పర్చూరు వైసీపీ కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి అవకాశాలేంటో ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ప్రపంచానికి చాటి చెప్పిందని పేర్కొన్నారు. సమ్మిట్‌లో 352 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయటంతో రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు, దాదాపు 20 రంగాల్లో 6 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని మహిళా ప్రజాప్రతినిధులను సత్కరించారు. జడ్పీటీసీలు, ఎంపిపిలు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, మండల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉమెన్స్‌డే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మోపిదేవి

కర్లపాలెం: మహిళల ఆర్థికాభివృద్ధితోనే రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి సాధ్యపడుతుందని కర్లపాలెం సర్పంచ్ నక్కా లలితకుమారి అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని కర్లపాలెం వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయ ఆవరణలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పలు ఆటలు పోటీలు నిర్వహించారు. అనంతరం మండల సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభకు సర్పంచ్ లలితకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల సమాఖ్య ప్రతినిధులు అందరూ కలిసి సర్పంచ్ లలితకుమారి డిఆర్‌డిఎ డిపిఎం బాపట్ల ప్రమీలారాణితో పాటు ప్రతిభ కనపరచిన పశువైద్యాధికారి ఆర్ దివ్య, మహిళా పోలీసు సౌందర్య, సిసి ఎం లక్ష్మిసోమేశ్వరి, అకౌంటెంట్ లక్ష్మి, విఒఎలు శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, షాలిని తదితరులను దుశ్శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఎన్ శ్రీనివాసులురెడ్డి, యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, సిసిలు ఎస్ పూర్ణచంద్రరావు, కే శివకోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, విఒఎలు మార్తమ్మ, మంజుల, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, బాపట్ల జిల్లా (ఎస్‌టియు) శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పట్టణంలో ఎన్జీవో హోంలో నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులు 60 మందిని సన్మానించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కోఆర్డినేటర్ ఎం సౌజన్య, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్, వెన్నకోట సాంబశివరావు, పీవీ నాగరాజు, నూర్‌బాషా సుభాని, ఉదయ శంకర్, శివయ్య, పరిశుద్ధ రావు, ప్రభాకర్, గుడారంకయ్య, నారాయణ, ఏవి నారాయణ, డివి శ్రీనివాస్, యేసురత్నం, సుబ్బారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు (కొల్లూరు): కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో బుధవారం వెటర్నరీ వైద్యురాలు అమ్మను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. లింగ వివక్షకు వ్యతిరేకంగా మహిళా ఉద్యమం ద్వారా మహిళా దినోత్సవం ఉద్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి సుబ్బారావు, రైతు సంఘం నాయకులు బిఎల్‌కె ప్రసాద్, నాయకులు ఎం సత్యనారాయణ, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




అద్దంకి బధిరుల ఆశ్రమ పాఠశాలలో..



సంతమాగులూరు పొలాల్లోనే హ్యాపీ ఉమెన్స్ డే..



బల్లికురవలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబులు నాయక్



ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్ల జిల్లా యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యుటిఎఫ్ కార్యాలయం బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలు విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కర్లపాలెం మండలం యాజలి జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పి సంధ్యారాణి, బాపట్ల మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం బి రాజశ్రీ, బాపట్ల ఎవివి హైస్కూల్ ఉపాధ్యాయిని వై సత్యవతిలను సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు వివిధ క్రీడలు నిర్వహించి విజేతలకు అందజేశారు. కార్యక్రమం లో జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు జే వినయ్ కుమార్, జిల్లా కోశాధికారి ఎం వెంకటేశ్వరరెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు, నూతలపాటి కోటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు జి రాజేష్, వై రంగారెడ్డి, టీ నాగరామారావు, వైవి నారాయణ, పి వెంకటేశ్వర్లు, బివి శ్రీనివాస్, జెపి సుజాత, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

ప్రతిభావంతులైన మహిళలకు టిడిపి సన్మానం

ప్రజాశక్తి-బాపట్ల

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలలో రాణిస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటున్న బాపట్ల నియోజకవర్గానికి చెందిన సంగీత కళాకారిణి చంద్రపాటి సూర్యప్రభ, నాదస్వర విద్వాంసురాలు ఏ విజయలక్ష్మి, రచయిత్రి సి భవానిదేవి, యోగ మాస్టర్ మానం మల్లేశ్వరి, యోగ గురువు ధూళిపాళ్ల శైలజలను నరేంద్రవర్మ పార్టీ మహిళా నాయకులతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మానం విజేత, పార్టీ పార్లమెంటరీ నాయకురాలు పల్లం సరోజిని, మహిళానాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ బాబూరావు

ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం: డాక్టర్ బాబూరావు

ప్రజాశక్తి-చీరాల: విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ అవగాహన కలిగి ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనతను నివారించవచ్చని రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబురావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హారిస్పేటలోని బాలికల వసతి గృహంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రక్తహీనత బారిన పడకుండా మంచి ఆహారం తీసుకోవాలని కోరారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పూలదశ రామకృష్ణ, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 9 మార్చి 2023

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

మహిళలు సామాజిక,రాజకీయ,ఆర్థిక రంగాల్లో ముందుండాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లివెంకాయమ్మ తెలిపారు. స్థానిక బూచేపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం మహిళలను ఘనంగా సత్కరించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఒంగోలు సబర్బన్ :** వైసిపి జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కత్తిరించి మహిళాదినోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుతులు అందజేశారు. అనంతరం వివిధ హోదాల్లోని మహిళలను మహిళా నేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి, సోదరి సుంకర రమణి, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, మేదర కార్పొరేషన్ చైర్మన్ లలిత, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, పలువురు మహిళా కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మహిళల సేవలు నిరుపమానం

జిజిహెచ్ సూపరిండెంట్ భగవాన్ నాయక్

ఒంగోలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు సేవలందించేది సింహభాగం మహిళలేనని, వారి సేవలు నిరుపమానమని, మహిళా సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామని జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ అన్నారు. ఎపి ప్రభుత్వ నర్సింగ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మహిళా సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ చైతన్య వర్మ, నర్సింగ్ సూపరిండెంట్ బి. సంపూర్ణమ్మ, గంగమ్మ, విజయలక్ష్మి, నర్సింగ్ అసోషియేషన్ అధ్యక్షులు కె. మంజోష్, కార్యదర్శి ఉదయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ వందనాదేవి, బత్తుల



పొదిలిలో దుస్తులు పంపిణీ చేస్తున్న వరలక్ష్మమ్మ

విజయకుమార్, హనుమంతు, రమణా నాయక్, జానీబాషా, మహేష్ పాల్గొన్నారు. **దొనకొండ :** స్థానిక వైకెపి కార్యాలయంలో ఎపిఎం జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉషామురళి, నోడల్ స్టోర్ మేనేజర్ ఎఫ్రాయిమ్, సిసిలు, విఒఎలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** వైఎస్ఆర్ కాంత్రి పథం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎపిఎం కె.గోపాలకష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్. భారత్ గాస్ కంపెనీ ఆధ్వర్యంలో



చీమకుర్తిలో వెంకాయమ్మను సన్మానిస్తున్న మహిళలు

మండల సమైక్య అధ్యక్షురాలు దీనమ్మ, అకౌంటెంట్ల నాగమణి, అరుణ కుమారి, భాగ్యలక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిసిలు యగ్రా, రాజయ్య, రామయ్య,వెంకటరెడ్డి, సురభయ్య, విఒఎలు, గ్రామ సంఘం ప్రతినిధులు, రైతు మిత్రలు పాల్గొన్నారు. **పెద్దారవీడు :** స్థానిక వైకెపి కార్యాలయంలో ఎపిఎం శ్రీనివాసులు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి దుగ్గెం చెన్నమ్మ, ఎంపిటిసి గొట్టం రాజనారాయణమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు. **దర్శి :** మహిళలకు చట్టాలలో సమాన హక్కులు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి జిఎల్‌వి. ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎస్‌సికాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. తమ హక్కులు, విధులు, బాధ్యతలు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు



పామూరులో మాట్లాడుతున్న సయ్యద్ షమ్మీ

మనోరమ్మ, సురేష్, సంఘసేవకులు జీవిరత్నం, మాజీ సర్పంచి జిసి. గురవయ్య, ప్రేమ్‌కుమార్, పాల్గొన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ దుర్గాప్రసాద్, లీలాకృష్ణ, ఉష, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **తాళ్లూరు :** మండల పరిధిలోని తూర్పుగంగవరంలో మహిళా దినోత్సవం సందర్భంగా మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంక టేశ్వర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **కనిగిరి :** మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేంది టిడిపియేననని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు కేక్‌కట్ చేశారు. ఈకార్యక్రమంలో తెలుగు మహిళా నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** స్థానిక పోలీసు స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఫిరోజా ఫాతిమాను పోలీసు సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మహబూబ్ బాషా, సిబ్బంది షేక్ మొహిద్దిన్, మహబూబ్ బేగ్, భాస్కర్, లింగం, షాకీర్ బాషా, రమణయ్య పాల్గొన్నారు. మూలగుంటపాడులోని శ్రీవిద్యానికేతన్ హైస్కూల్ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఫిరోజా ఫాతిమా, స్కూల్ కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శింగరాయకొండ మండలం సోమరాజుపల్లిలోని పిఎన్‌సిఎ గ్రూపు ఆఫ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. గీతారాణిని కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి. నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పొదిలి :** అమ్మ ప్రేమ వెలకట్టలేనిదని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునుపూడి చెంచు



వైసిపి జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మేయర్, ఎమ్మెల్సీ సునీత



శింగరాయకొండలో డాక్టర్ గీతారాణికి సన్మానం

సుబ్బారావు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో అంతర్జాయతీ మహిళా దినోత్సవానిన నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచు సుబ్బారావు మాట్లాడుతూ తమ మాతమూర్తి గునుపూడి వరలక్ష్మమ్మ తల్లిగా తమకు ఉజ్వల భవిష్యత్తును అందించినట్లు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి అమ్మ తమ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గునుపూడి సోదరులు, కుటుంబ సభ్యులు వరలక్ష్మమ్మను ఘనంగా సత్కరించారు. అనంతరం వరలక్ష్మమ్మ చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త గునుపూడి మధుసూదన్ రావు, వరలక్ష్మమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వెలుగు ఎపిఎం మాణిక్యరావు తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎంఎస్ ఒబిలు.ఎం.రమణమ్మ, జి.శ్రీదేవి, కె.లక్ష్మమ్మ, విఒ ఒబిలు, విఒఎలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మి రెడ్డి, వి.కష్ణారెడ్డి, సిసిలు, పాల్గొన్నారు. బెల్లంకొండ కళాశాలలో మేనేజింగ్ డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** మద్దిపాడు హైస్కుల్‌లో సిఐటియు ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ మహిళలు చేస్తున్న ఇంటి పనికి విలువ గుర్తింపు లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అందని ద్రాక్షలాగే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు పద్మావతి, లలిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మద్దిపాడు ప్రాథమిక ఆర్యోగ కేంద్రం సిబ్బందికి. ముగ్గులు, కబడ్డీ, వ్యాసరన, డిటేట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు డాక్టర్ మాసన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద మోహనరావు, హెల్త్ సూపర్ వైజర్ నాగేశ్వరరావు, బాలకోటయ్య, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** నేటి ఆధునిక సమాజంలోనూ మహిళలకు రక్షణ లేకుండా పోయినట్లు ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతీ తెలిపారు. స్థానిక శాంతి నగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలతీ మాట్లాడుతూ విద్య వైద్య రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి తేళ్ల మౌనిక, నవనీతం, గీత మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** స్థానిక వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఒఎలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పెద్దిరాజు, వెలుగు ఎపిఎం నారాయణ, రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఫెసిలిటేటర్స్ కె.కపావర్మ, లక్ష్మిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దర్శిలో మాట్లాడుతున్న న్యాయమూర్తి

పెద్దదోర్నాల లో..

పెద్దదోర్నాల : ఆర్‌డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నటరాజ్ సర్కిల్‌లో మానవహారం చేపట్టారు. ఈ కార్యమ్రంలో ఎక్సైజ్ సిఐ రాగ మయూరి, హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగి అన్నపూర్ణ, ఆర్‌డిటి ఏరియా టీమ్ లీడర్ వేమయ్య, ఆర్‌డిటి సిబ్బంది పాల్గొనారు. స్థానిక ఏకలవ్య మోడల్ స్కూల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి ప్రశాంతి, డాక్టర్ యగ్నిక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, విలేజ్ హెల్త్ క్లినిక్స్ మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లులు, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్ఇబి సిఐ వెంకట రమణ తెలిపారు. స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, ప్రభుత్వ వైద్యశాల ఎముకల వైద్య నిపుణురాలు డాక్టర్ ముబిన, స్కూల్ ప్రిన్సిపల్ షరీఫ్, స్కూల్ ఇన్‌ఛార్జి అబ్దుల్ రెహమాన్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. షార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ విద్యాలయంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ పద్మావతి, షార్డ్స్ సంస్థ సభ్యులు మహేష్, మరియబాబు పాల్గొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మహిళా నాయకురాలు రమణమ్మను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, అంజయ్య, సత్యనారాయణ గౌడ్, కామేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్‌వలి, కోటయ్య పాల్గొన్నారు. ఆర్‌డిటి ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీధులలో ర్యాలీ నిర్వహించారు. యర్రగొండపాలెం పంచాయతీ కార్యాయలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి రామావత్ అరుణాబాయిని చైతన్య నగర్ సచివాలయ కన్వీనర్ మాధవి కుమారి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నాసర్‌వలి, ఫణింద్ర, గోపి, బాల చెన్నమ్మ, రోజా, సాయిశ్వేత పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కిమ్స్ వైద్యులు


హక్కుల కోసం పోరాడిన మహిళలను స్మరించుకోవాలి

కిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీహరిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు

తమ హక్కుల కోసం పోరాడిన ముఖ్యమైన మహిళలందరినీ మహిళా దినోత్సవం సందర్భంగా స్మరించుకోవాలని కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.శ్రీహరిరెడ్డి తెలిపారు. కిమ్స్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.అంకిరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రత్యేక ప్యాకేజీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాకేజిలో మహిళలకు ప్రసూతి మరియు స్త్రీల వైద్య విభాగంలో ఉచిత ఓపి, అన్ని రకాల పరీక్షలపై 50 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గైనకాలిజిస్ట్ డాక్టర్ కల్పన గింజుపల్లి, డాక్టర్ సుజని సుంకర, డాక్టర్ జి.విజయలక్ష్మీ, డాక్టర్ బి.హైందవి, డాక్టర్ పి.సింధూర, డాక్టర్ బి.ఎస్.జి శైలజ, డాక్టర్ టి.అనూష, సీనియర్ డైటీషియన్ ఎ.అరుణప్రియ, నర్సింగ్ సూపరింటెండెంట్ జి.రజనీ, ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్ కె.రాధిక పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి



కనిగిరిలో మాట్లాడుతున్న విశ్రాంత ఆర్‌జెడి గోపాల్‌రెడ్డి


శింగరాయకొండలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

వెనుకబడిన ప్రకాశం జిల్లా అందులో కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పిడిఎఫ్ అభ్యర్థులు ఎమ్మెల్సీ మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి.బాబురెడ్డిని గెలిపించాలని విద్యాశాఖ విశ్రాంత జేడీ టి. గోపాల్‌రెడ్డి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య,విశ్రాంత జడ్‌పి సిఇఒ శేషయ్య, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్ కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నిమ్జ్, దొనకొండ పారిశ్రామిక కారిడార్, వెలుగొండ ప్రాజెక్ట్, తాగునీటి,సాగునీటి సమస్య తదితర అంశాలలో ప్రగతి సాధించాలన్నా, నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్ ఏర్పాటు కావాలన్నా ప్రజా సమస్యలపై పోరాటం చేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ఎన్నికల్లో రాజకీయ జోక్యం దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ ఐక్యంగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ యూనియన్, యుటిఎఫ్, జెవివి, సిఐటియు నాయకులు నరేంద్ర, షేక్ ఖాదర్‌వలి,వి. నాగిరెడ్డి,వి. మాలకొండారెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఒంగోలు కలెక్టరేట్** : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులు పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డికి మొదటిప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. స్థానిక డివైఎఫ్ కార్యాలయంలో కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు మాట్లాడుతూ పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను జిల్లా కమిటీ బలపరుస్తుందన్నారు. పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబురెడ్డి, పట్టభద్రుల అభ్యర్థిగా మేగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సమయంలో తాము అధికారం లోకి వస్తే ప్రతి సంవత్సరం డిఎస్‌సి, ఒక మెగా డిఎస్‌సి ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తామన్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వారానికే సిపిఎస్ రద్దు చేస్తామని, రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలు చేత ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినట్లు తెలిపారు. పిడిఎఫ్ తరుపు పోటీ చేసే అభ్యర్థులు ప్రజా ఉద్యమాల ద్వారా వచ్చిన వారు కావటంతో వారికి ఓటు వేసి గెలిపించాలని నిరుద్యోగ యువతి యువకులు,ఉద్యోగ, ఉపాధ్యాయ ,అధ్యాపక, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ రిటైర్డ్ ఉద్యోగ వర్గాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి వై.దానియేలు, అధ్యక్షుడు కిరణ్ , ఊపాధ్యక్షుడు కార్తిక్ పాల్గొన్నారు. **శింగరాయకొండ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రముఖ వైద్యులు, జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.హరిబాబు కోరారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ నియోజక వర్గ అభ్యర్థి బాబు రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకుడు కొల్లూరు వెంకయ్య, సిఐటియు నాయకులు టంగుటూరి రాము, టి.రామ్మూర్తి ,అత్తోట సువర్ణ ,రాజు, పడిదపు రవికుమార్ , నాగార్జున , ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. **మద్దిపాడు :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిపిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కౌలు రైతు సంఘం జిల్లా నాయకుడు ఎస్‌కె.మాబు కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కనపర్తి సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపై పోరాడే పిడిఎఫ్‌అభ్యర్థులను గెలిపించాలన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ నియోజక వర్గ అభ్యర్థి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, మండల కార్యదర్శి ఆదిలక్ష్మి ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు


మద్దిపాడులో మాట్లాడుతున్న ఎస్‌కె. మాబు


ఒంగోలులో మాట్లాడుతున్న కెఎఫ్.బాబు


నూతన వధువును ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే స్వామి

ఎమ్మెల్యే స్వామి ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని చోడవరం గ్రామానికి చెందిన పోతినేని వెంకట్రావు, పద్మ దంపతులు కుమార్తె పూజిత వివాహ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని వధూవును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జి.రామయ్యచౌదరి, నాయకులు బత్తుల నారాయణస్వామి, రావిపాటి మధుసూదనరావు, రాఘవ పాల్గొన్నారు.

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-టంగుటూరు


అట్లూరి శ్రీనివాసరావు

స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు బోర్డులో గురువారం నుంచి పొగాకు కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. బోర్డు పరిధిలోని తూమాడు గ్రామ రైతులకు చెందిన 45 పొగాకు బేళ్ల కొనుగోళ్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఫ్లోర్ కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి బుధవారం 892 పొగాకు బేళ అమ్మకానికి వచ్చాయి. అందులో 820 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 72 తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.192, సరాసరి ధర రూ.196 పలికినట్లు వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎస్. రామారావు తెలిపారు.


కుర్చీలు అందజేస్తున్న చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సభ్యులు

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెంలోని అంగన్‌వాడీ (బీసీ) కేంద్రానికి చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో టేబుల్, కుర్చీలు బహూకరించారు. ఈ సందర్భంగా చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రధానంగా మహిళలు తమ హక్కులు, విధులు, బాధ్యతలు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విట్టా కోటేశ్వర్లు, టి.వీరాచారి, జ్యోతి ప్రసాద్ రావు, సయ్యద్ నూరుబాషా, పబ్బిశెట్టి రవికుమార్, అడిపి నాగయ్య, షేక్ మహబూబ్ బాషా, అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షంషాద్, ఆయా షేక్ ఖాసింబి, గ్రామపెద్దలు, మహిళలు , చిన్నారులు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

టిడిపి కార్యకర్త హజరత్ మృతి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలకేంద్రమైన హనుమంతునిపాడుకు చెందిన టిడిపి కార్యకర్త షేక్ హజరత్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హజరత్ పార్థివ దేహానికి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. హజరత్ మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, నాయకులు గంట శ్రీనివాసరెడ్డి, మురహరి నరసయ్య, టి.వీరనారాయణరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గంట వెంకటేశ్వరరెడ్డి, చిన్నపరెడ్డి, వై. నారాయణరెడ్డి, తిరుపాలు, కమల్, గంట రవీంద్రారెడ్డి, ఖాదర్ బాషా, హరనాథ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, టిడిపి నాయకులు ఉన్నారు.

వెంకట్రావుకు ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామానికి చెందిన మాజీ విలేకరి కొత్తపల్లి వెంకట్రావు అనారోగ్యంతో మంగళవారం మతి చెందాడు. ఆయన మృతదేహాన్ని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, టిడిపి నాయకులు మక్కెన వెంకట్రావు, సిరిమల్లె శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం


మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

స్థానిక శివసదన్‌లో కోటపాటి శ్రీనివాసులు అధ్యక్షతన దేవలూటి శంకర్, మిరియాల రమణ ఆధ్వర్యంలో రజక విద్యాసేవాసంఘం ప్రాంతీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసేవాసంఘ పనితీరు గురించి అడ్మిన్ అమర్తలూరి సుబ్బారావు వివరించారు. ప్రకాశం జిల్లాలో ఏఒక్క రజక విద్యార్థి తన చదువు ఆగకుండా కొనసాగడానికి తమ సంస్థ అండగా ఉంటుందని చెప్పారు. అడ్మిన్ డివి.చంద్ర కుమార్ మాట్లాడుతూ రజక విద్యాసేవాసంఘం ప్రకాశం-2023 పేరుతో ప్రచురించిన డైరీ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ఇటీవల వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న కొన్నే ప్రసాదరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొన్నెప్రసాదరావు, కళ్ళగుంట వెంకట్రావు, రజక సంఘ నాయకులు పానుగంటి నాస రయ్య, పిచ్చయ్య, వంగపాటి వెంకటేశ్వర్లు కోటపాటి శ్రీను అగ్రహారం పాల్గొన్నారు.

చదువుతో ఉన్నత జీవనం: న్యాయమూర్తి

ప్రజాశక్తి-పర్చూరు

స్వయంకృషితో జీవించేందుకు సమాజంలో ఉన్నతంగా ఉండేందుకు చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని సీనియర్ సివిల్ జడ్జి ఎం కుముదిని సూచించారు. పర్చూరు ఐసిడిఎస్ శాఖ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిడిపిఒ జి సుభద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కుముదిని మాట్లాడుతూ మహిళలకు చదువు ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. పిల్లల ఆసక్తినిబట్టి అందుకు అనుగుణంగా ఎదిగేందుకు సహకరిస్తే వారి ఉన్నతికి ఉపయోగపడుతుందన్నారు. చదువు జీవితంలో ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు. పిల్లలకు పెళ్లిఈడు రాకముందే వివాహాలు చేయటం చట్టపరంగాను, ఆరోగ్యపరంగానూ మంచిదికాదని అన్నారు. అంగన్‌వాడీలు అవగాహన కల్పించాలని కోరారు. మహిళలకు, చిన్నారులకు ఉచితంగా న్యాయ సహాయం పొందే అవకాశం చట్టం


సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి కుముదిని

కల్పించిందన్నారు. ఏదైనా సమస్య వస్తే స్థానిక న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు. మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి అందజేశారు. అనంతరం న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. పర్చూరు మండలంలోని వెలుగు కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు డి నాగమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం 10 మంది మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో ఏపిఎం వి లాజరు, విఒఏ సిబ్బంది పాల్గొన్నారు. పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సం సందర్భంగా నర్సులకు తెల్ల కోట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు, సీనియర్ అడ్వకేట్ రావి సత్యానారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎన్ గురుమహేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బి సునీత, ఇ సింధు, క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోట శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, కాసు అశోక్, పి వెంకన్న, పి చంద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

11న బహిరంగసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రేపల్లె

జై భీమ్ యాక్సిస్ జస్టిస్, జై భీమ్ భారత్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 11న శనివారం సాయంత్రం 5 గంటలకు విజయవాడ జింఖానా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు పిలుపునిచ్చారు. బుధవారం బాపట్ల జిల్లా రేపల్లెలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కోల్పోయే ప్రతి ఒక్కరూ న్యాయం పొందటానికి అర్హులేనని అన్నారు. అలాంటి వారి కోసం ఇంటి ముంగిటే న్యాయం పొందే అవకాశాన్ని దశ యాప్ ద్వారా కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. న్యాయం కోసం నేను సైతంలో భాగంగా



బహిరంగసభను జయప్రదం చేయండి

నూతనంగా రూపొందించిన దశ యాప్‌ను పార్టీ అధినేత, మాజీ న్యాయమూర్తి, హైకోర్టు అడ్వకేట్ జడ శ్రావణ్‌కుమార్ బహిరంగ సభలో ఆవిష్కరించనున్నారని వివరించారు. ఒక ఐడియా మీ జీవితాన్ని మార్చినట్లే ఒక్క ఎస్ఎంఎస్ ద్వారా న్యాయం పొందవచ్చని, తద్వారా మన కష్టం నుంచి బయట పడవచ్చని అన్నారు. ఈ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సుబ్బారావు పిలుపునిచ్చారు. రేపల్లె నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల వారి అభ్యున్నతికి కోసం శ్రావణ్ కుమార్ పాటు పడుతున్నారని 20 సంవత్సరాలు సర్వీస్ ఉన్నన్నప్పటికీ న్యాయమూర్తి ఉద్యోగాన్ని సైతం వదులుకొని ప్రజలకు సేవ చేయాలని వచ్చారని, అలాంటి వారి కోసం పనిచేస్తున్న ఆయనకు అండగా ఉందామని బహిరంగ సభను జయప్రదం చేయాలని రాంజీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు, చెరుకూరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే చేనేత సంఘాలకు పునరుజ్జీవం

ప్రజాశక్తి-రేపల్లె

గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై ఉనికి కోల్పోయే పరిస్థితుల్లో వున్న చేనేత రంగం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి చొరవతో తిరిగి గాడిలో పడిందని, అదే స్ఫూర్తితో చేనేత సహకార సంఘాలకు పునరుజ్జీవం పోసేందుకు సంకల్పించామని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. బాపట్ల జిల్లాలోని ఇసుకపల్లె, ఐలవరం, రేపల్లె చేనేత సహకార సంఘాలను బుధవారం ఆయన సందర్శించారు. సహకార సంఘాల్లో చేనేత కార్మికులు నేస్తున్న వస్త్ర ఉత్పత్తులను పరిశీలించి నేత కార్మికుల కళా నైపుణ్యాన్ని అభినందించారు. చీరెలు, డ్రెస్ మెటీరియల్స్, చున్నీలు, షర్టింగ్ క్లాత్, లుంగీలు, పంచెలు, టవళ్లు, దుప్పట్ల నాణ్యతను పరిశీలించారు. ఆయా సందర్భాల్లో జరిగిన సభలలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన చేనేత కళాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకే ఆప్కో అవిర్భవించిందన్నారు. నేతన్నలు తయారు చేస్తున్న వస్త్ర ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, తద్వారా కార్మికులకు నిరంతర ఉపాధి చూపించడంతోపాటు ప్రభుత్వం అందించే రాయితీలు, సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించడమే ఆప్కో ముఖ్యోద్దేశమన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించక మునుపు నుంచి నడుస్తున్న ఇసుకపల్లి, ఐలవరం వంటి సొసైటీలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వున్నాయని, వాటన్నింటినీ మరింతగా అభివృద్ధి పరిచేందుకు ఆప్కో తరపున తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గతంలో జరిగిన చిన్నచిన్న పొరపాట్ల కారణంగా న్యాయపరమైన చిక్కులు ఎదురుకావడంతో ఆప్కో పనితీరు వేగంగా సాగలేకపోయిందని, ఆ అవరోధాలన్నింటినీ అధిగమించి చేనేతపై ఆధారపడిన కార్మిక కుటుంబాల అభ్యున్నతికి, సహకార సంఘాల బలోపేతానికి, ఆప్కో పరిపుష్టికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పేద, బడుగు,


చేనేత విభాగాన్ని పరిశీలిస్తున్న గంజి చిరంజీవి

బలహీనవర్గాల సంక్షేమంపై ఎంతో ముందుచూపు వున్న సీఎం జగన్ మోహనరెడ్డి విప్లవాత్మకమైన ఆలోచనలతో అణగారిన వర్గాలకు అండగా నిలుస్తున్నారని, చేనేత సాధకబాదకాలపై సమగ్రమైన అవగాహన కలిగిన సీఎం జగన్ నేతన్న నేస్తం ద్వారా చేనేతల కుటుంబాల్లో వెలుగులు నింపారని చెప్పారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఆరు నెలల ముందుగానే నేతన్న నేస్తం విడుదల చేసి గొప్ప మనసును చాటుకున్నారని చెప్పారు. జగనన్న నాయకత్వంలోనే చేనేతల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదల సాధ్యమవుతుందని చిరంజీవి స్పష్టం చేశారు. ఎంతో సాహసమైనప్పటికీ ఈ నెల 17వ తేదీన మంగళగిరిలో చేనేత సహకార సంఘాల జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు ఎనిమిది సంవత్సరాల తరువాత జరుగుతున్న జనరల్‌బాడీ సమావేశానికి సహకార సంఘాల ప్రతినిధులు హాజరై తమ సమస్యలు తెలపాలని, సలహాలు, సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆయా సొసైటీల అధ్యక్షులు, సభ్యులు, చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం

ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

సమాజ పురోభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. బాపట్ల జిల్లాలోని ఇసుకపల్లె, రేపల్లె చేనేత సహకార సంఘాలను సందర్శించిన ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేనేత మహిళలను ఘనంగా సన్మానించారు. ఇసుకపల్లి 17వ వార్డు అధ్యక్షురాలు ఆకురాతి గంగమ్మ, సొసైటీ డైరెక్టర్ నాగమల్లేశ్వరమ్మ, మహిళా అధ్యక్షురాలు పెండిపాటి భారతిలను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుస్తోందని, అటువంటి కుటుంబ వ్యవస్థను సక్రమంగా నడిపించేది మహిళామణులే అన్నారు. సమాజ కట్టుబాట్ల వలన ఒకప్పుడు కేవలం వంటింటికే పరిమితమైన మహిళలు లింగ వివక్షను, సమాజ రుగ్మతలను ధీటుగా ఎదుర్కొని నేటి పోటీ ప్రపంచంలో పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణించడం మంచి పరిణామమన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ శాంతి, సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరుస్తాయని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అన్నింటా మహిళలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, అమ్మఒడి, జగనన్న కాలనీలు, పేదలకు సొంతిళ్లు, జగనన్న చేయూత, నవరత్నాల పథకాల ద్వారా నేరుగా మహిళలకే సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.

సనాతన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడింపజేసిన స్త్రీ జాతి ఔన్నత్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా వుందన్నారు. కార్యక్రమంలో కౌతరపు వెంకట నాంచారరావు, సొసైటీ అధ్యక్షులు, శోభన్ బాబు, మేనేజర్, పట్టెం శ్రీనివాసరావు, రేపల్లె సొసైటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్స్ గుర్రం వెంకటేశ్వరరావు, జానం గోవిందరావు, సాధు శ్రీనివాసరావు, ఆకురాతి సుబ్బారావు, కొర్నిపాటి శివకోటేశ్వరి, సభ్యులు పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు: సిడిపిఒ

ప్రజాశక్తి-పంగులూరు

ప్రజాశక్తి
కథనానికి స్పందన

ఎవరైనా అవినీతికి పాల్పడి డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే అలాంటివారిపై తగిన చర్యలు తీసుకుంటామని, ఐసిడిఎస్ కోరిశపాడు ప్రాజెక్ట్ సిడిపిఒ కృష్ణకుమారి అన్నారు. 'బిల్లులు కావాలా? డబ్బులు ఇవ్వండి' అనే శీర్షికతో ఈనెల 4వ తేదీన 'ప్రజాశక్తి' పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఆమె బుధవారం ఈ ప్రకటన చేశారు. ప్రాజెక్టు పరిధిలో విచారణ చేశామని, కార్యకర్తల నుంచి ఎవరూ ఏ విధమైన పర్సంటేజీలు తీసుకోలేదని ఆమె పేర్కొన్నారు.


పశువులకు వైద్యం అందిస్తున్న వైద్యులు

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-రేపల్లె: మండలంలోని పేటేరు గ్రామంలో గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి, కనపర్తి రవికిరణ్ మండల వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మి కుమారిని కలిసి బుధవారం ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానిక సంగం డెయిరీ వద్ద ఈ మెగా వైద్య శిబిరాన్ని పేటేరు గ్రామ వైసిపి ఇన్‌ఛార్జి కనపర్తి రవికిరణ్ ప్రారంభించారు. రైతుల కోసం వైసిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నైపుణ్యం గల పశు వైద్యులు వచ్చారని, పశువులను పరీక్షించి అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నారని చెప్పారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత పశు కృత్రిమ గర్భధారణ పథకం కింద ఎదకు రాని పాడి పశువులకు ఉచితంగా కృత్రిమ గర్భధారణ చికిత్స చేశామన్నారు. సంవత్సరానికి ఒక దూడ పథకంపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ పథకం కింద మూడుసార్లు కృత్రిమ గర్భధారణ నిర్వహిస్తామన్నారు. 87 పశువులకు కృత్రిమ గర్భధారణ చికిత్సలు, 24 లేగదూడలకు, 100 గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మీనాక్షి దేవి నగరం మండల పశు వైద్య అధికారి కరిముల్లా, డాక్టర్ జగదీష్, సంగం డెయిరీ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి సభ్యులు రావు ప్రభాకర్‌రావు, వైసిపి ఇన్‌ఛార్జి కనపర్తి రవి కిరణ్, వైసిపి నాయకులు రావు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పి కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చీరాల

కొత్తపేట పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న జిల్లా పరిషత్ కార్యాలయ స్థలాన్ని బుధవారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పంచాయతీరాజ్ డిఇ శేషయ్యతో కలిసి పరిశీలించారు. కార్యాలయ నిర్మాణానికి సంబంధించి పలు సూచనలను అధికారులకు అందించారు. అనంతరం రోడ్లు, డ్రైనేజీలను ఆయన పరిశీలించారు. పంచాయతీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా కుందేరును ఆయన పరిశీలించి మురుగునీటి పారుదలకు అంతరాయం కలిగిస్తున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ మురుగునీరు పారుదలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై సూచనలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, ఎఇ, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, పలువురు అధికారులు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపెయిన్‌లో భాగంగా బెతూన్ నర్సింగ్‌హోం సీనియర్ వైద్యులు, జెవివి రాష్ట్ర నాయకులు ఎన్.రంగారావు శింగరాయకొండకు చెందిన సీనియర్ వైద్యులు హరిబాబు బుధవారం ఒంగోలులోని15 వైద్యశాలల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. అందులో భాగంగా దుర్గా కంటి వైద్యశాల డాక్టర్ దుర్గాప్రసాద్‌కు కరపత్రం అందజేస్తున్న దృశ్యం.

\- ప్రజాశక్తి, ఒంగోలు

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందాం: గోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విశ్రాంత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ టి.గోపాల్‌రెడ్డి అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గిద్దలూరు పెన్షనర్స్ భవనంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, రిటైర్డ్ జిల్లా పరిషత్ సిఈఓ జి.శేషయ్య, జన విజ్ఞానవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు పి.స్వరూపరెడ్డి, జె.వి.వి జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గిద్దలూరు అధ్యక్షులు జి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బ్యాలెట్ పేపర్ల తరలింపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ పేపర్లను బుధవారం కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్ రూమ్ నుంచి ప్రత్యేక వాహనాలలో డివిజన్ కేంద్రాలకు అధికారులు పంపించారు. మూడు డివిజన్లకు కలిపి మొత్తం 22 రూట్ల వారీగా వీటిని సరఫరా చేసేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఈ మేరకు డివిజన్ల వారీగా, పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ పేపర్లకు ప్రత్యేక సీరియల్ నెంబర్లు కేటాయించారు. వీటిని ప్రత్యేక బాక్సులలో ఉంచి సీలు వేశారు. రిజర్వ్ బ్యాలెట్ పత్రాలను కూడా అందుబాటులో ఉంచారు. వీటితో పాటు ఓటర్లు ప్రాధాన్యతా క్రమంలో బ్యాలెట్ పత్రాలపై నెంబర్లు వేయడానికి ఎన్నికల సంఘం సమకూర్చిన ప్రత్యేకమైన సామాగ్రిని కూడా పోలింగ్ కేంద్రాల వారీగా పంపిణీ చేశారు. మొత్తం ప్రక్రియను డి.ఆర్.ఓ.బి చినఓబులేసు, జెడ్పి సిఈఓ జాలిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు పర్యవేక్షించారు.



ప్రత్యూషను సత్కరిస్తున్న నల్లూరి నర్సింగ్‌హోం వైద్యులు, సిబ్బంది

'నల్లూరి'లో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలులోని నల్లూరి నర్సింగ్ హోమ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాతులూరి నరసింహ మూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, మహిళా సాధికారత సాధించే దిశగా నడిపించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని తెలిపారు. హాస్పిటల్ ఎండీ డాక్టర్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ మహిళలు తమ కుటుంబం కోసం, సమాజ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లూరి హాస్పిటల్‌లో స్త్రీలకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించినట్లు తెలిపారు. ఉచిత ఓపీతో పాటు నిర్ణీత పరీక్షలపై 50 శాతం డిస్కౌంట్, నార్మల్ డెలివరీ రూ.15 వేలు, సిజేరియల్ రూ.25 వేలకే సింగిల్ రూమ్ సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ నల్లూరి అరుణారావు మాట్లాడుతూ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సమాజ స్థాపనలో స్త్రీ కాంట్రిబ్యూషన్ కూడా ఎంతో ఉందని తెలియజేశారు.

ఎఫ్ఎఫ్ఐ ఆర్ఫన్ చిల్డ్రన్స్ హోమ్ ఆర్గనైజర్ ప్రత్యూష అనాథ పిల్లలకు చేస్తున్న సేవలకు గానూ నల్లూరి నర్సింగ్ హోమ్ తరపున ఆమెను ఘనంగా సత్కరించారు. ఆర్ఫన్ చిల్డ్రన్స్ హోమ్‌కు రూ.పది వేల ఆర్థిక సాయం అందజేశారు. ముఖ్యఅతిథిగా సోషల్ సర్వీస్‌లో నేషనల్ అవార్డు పొందిన కోమట్ల త్రినాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. చిల్డ్రన్స్‌హోం చిన్నారులు ప్రదర్శించిన కళారూపకం అందరినీ అలరించింది. కార్యక్రమంలో నల్లూరి నర్సింగ్ హోమ్ సీఈవో నల్లూరి నీరజ్, డాక్టర్ బేరి ఆంజనేయులురెడ్డి, డాక్టర్ స్నేహప్రియ, డాక్టర్ నల్లూరి దీప్తి, డాక్టర్ దివ్యభారతి, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసింసైదా, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా సమానత్వం కోసం

సమరశంఖం పూరిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో సంబరాలు కాదని, మహిళా సమానత్వం కోసం సమర శంఖం పూరిద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు సత్యనారాయణ పురంలో సభ నిర్వహించారు. సభకు ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సంబరాలు, సరదా కార్యక్రమాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరపటం సరికాదని, మహిళా హక్కుల సాధన కోసం, సమాజంలో సమానత్వం కోసం పోరాడే స్ఫూర్తివంతమైన దినంగా జరపాలని ఆమె అన్నారు. పురుషాధిపత్య భావజాలం కలిగిన ప్రభుత్వాలు, పాలకులు మహిళా దినోత్సవాన్ని ఆ స్థాయికి దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవనిలో సగం, ఆకాశంలో సగంగా ఉన్న మహిళలు తరతరాలుగా సమానత్వానికి, మానవ హక్కులకు దూరంగా బతికారని క్లారా జట్కిన్ లాంటి మహోన్నత మహిళా నేతలు, సంఘాలు చేసిన వీరోచిత పోరాటాలు, త్యాగాల ఫలితమే మహిళలు కొన్ని హక్కులు చట్టాలు సాధించుకోగలిగారని తెలిపారు. పితస్వామిక భావజాలం మహిళలను వంటింటికి పరిమితం చేసి, విద్యా, ఉపాధి, పరిపాలన లోకి మహిళలు ప్రవేశించకుండా అడ్డుకుందని తెలిపారు. ఈ భావజాలంపై



మాట్లాడుతున్న కంకణాల రమాదేవి

శతాబ్దాలుగా జరిగిన పోరాటాలే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి నాంది పలికాయని అన్నారు. 1910లో ప్రారంభమై నేడు ప్రపంచమంతా మహిళా హక్కుల దినంగా జరుపుతున్నారని తెలిపారు. 1975 నుంచి ఐక్యరాజ్యసమితి అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని పిలుపునిచ్చిందన్నారు. మన దేశంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా జాతీయోద్యమానికి ముందు నుంచే ఉద్యమాలు సాగాయని తెలిపారు. వితంతువుల పునర్వివాహాల కోసం, బాల్యవివాహాల రద్దు, వరకట్న దురాచార నిషేధం, సతీసహగమనం లాంటి సనాతన సాంప్రదాయాలపై సమరశీల పోరాటాలు జరిగాయని.. మహిళలతో పాటు అనేకమంది పురుషులు కూడా ఈ ఉద్యమాలకు అండదండగా నిలిచారని తెలిపారు. అశేష త్యాగాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలను నేటి పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనువాద భావజాలాన్ని నెత్తికెత్తుకున్న పాలకులు మహిళల అభివృద్ధికి ఆటంకంగా మారారని అన్నారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలకు, అరాచకాలకు అంతం పలకటం కాకుండా, దోషులకు రక్షణ కల్పించడం, అఘాయిత్యాలకు పాల్పడి జైలుకు వెళ్లిన వారికి స్వాగత సత్కారాలు, సన్మానాలు చేయడం లాంటి వికతమైన చేష్టలు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్నాయని అన్నారు. ఇవి మనువాద భావజాలంలో భాగమేనని ఆమె వివరించారు. గతంలో ఎన్నటికన్నా నేడు మహిళలు, బాలికల రక్షణ అత్యంత ప్రమాదకరంగా మారిందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళా లోకం సమానత్వ సాధన కోసం సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్యాన్సర్ స్పెషలిస్ట్ ఆర్వీ.రఘునందన్, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఒంగోలు వారు క్యాన్సర్ పై మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఐద్వా నాయకులు బి.రాజ్యలక్ష్మీ, కె.సజన మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు వై.అంజనీదేవి, కె.రాజేశ్వరి, జి.కళ్యాణి, కె.అరుణ, యన్.హారిణి, కె.కోటేశ్వరమ్మ, ఏ.సత్యవతి, ఆర్.తులశమ్మ, అరుణ, కె..విజయలక్ష్మి, కె.ఉద్యమ, యన్.కుసుమ, డి.ఉష, కె.ఈశ్వరమ్మ, పి.రాఘవమ్మ, పి.జ్యోతి, యం. నాగమణి, శైలజ పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్రత్యేక బ్యాలెట్ బాక్స్ సిద్ధం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకునే ఏర్పాట్లను అధికారులు చేశారు. వీరి కోసం ప్రత్యేక బ్యాలెట్ బాక్సును సిద్ధం చేశారు. ఖాళీ బ్యాలెట్ బాక్స్ కు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్‌లో సీల్ వేశారు. ఓటు వినియోగించుకునే ఉద్యోగులకు ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేశారు. గురువారం నుంచి వారు కలెక్టరేట్‌లో ఉండే ఈ బాక్సులో బ్యాలెట్ పత్రాలను వేయవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవి, వైసిపి రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతి కుమార్, టిడిపి అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివిఆర్.చౌదరి, సిపిఎం ఒంగోలు నగర కమిటీ సభ్యులు శ్రీరామ శ్రీనివాసరావు బిజెపి నేత అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం ద్వారా

ప్రైవేట్ స్కూళ్లలో ఒకటో తరగతి సీట్లు

జిల్లా విద్యాశాఖాధికారి పివిజె.రామారావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యా హక్కు చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూళ్ళలో 2023-24 విద్యాసంవత్సరానికి ఒకటో తరగతిలో అర్హులైన పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 24ను జారీ చేసింది. ఈ జీవో ప్రకారం ఐబి (అంతర్జాతీయ)ఐసిఎస్ఈ, సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ అన్నిటిలోనూ విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లను అర్హులైన పేద వర్గాల పిల్లలకు కేటాయించాల్సి ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి పివిజె.రామారావు తెలిపారు. ఈ సీట్లకు సంబంధించి మార్చి 4న నోటిఫికేషన్ విడుదలైందన్నారు. ఈ మేరకు ఆయా ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూళ్లు మార్చి 16 వరకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.



డిఇఒ రామారావు

రానున్న విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో చేరే విద్యార్థులు మార్చి 18 నుంచి ఏప్రిల్ 7వ తేదీ వరకు సంబంధిత వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థుల ఎంపిక ఏప్రిల్ 9 నుంచి 12 వరకు జరుగుతుందన్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఏప్రిల్ 13న ఉంటుందన్నారు. విద్యార్థులు ఏప్రిల్ 15 నుంచి 21 వ తేదీల లోపు ఆయా స్కూళ్ళలో చేరికలను ఖరారు చేసుకోవాలన్నారు. రెండో విడత సీట్ల కేటాయింపు ఏప్రిల్ 25న చేపడతారని చెప్పారు. ఎంపికయిన విద్యార్థులు ఏప్రిల్ 26 నుంచి 30వ తేదీ లోపు ఆయా స్కూళ్లలో చేరాలన్నారు. ఈ ప్రవేశాలకు సంబంధించి సమస్యలకు 14417 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించాలని చెప్పారు. ఈ స్కూళ్ళకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఒక్కొక్క విద్యార్థికి పట్టణ ప్రాంతాల్లో రూ.8 వేలు, రూరల్‌లో రూ.6,500, గిరిజన ప్రాంతాల్లో రూ.5,100 చొప్పున చెల్లిస్తారన్నారు. అనాథలు,హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, సంవత్సరానికి గ్రామాల్లో రూ.1.20 లక్షలు, పట్టణాల్లో రూ.1.44 లక్షల లోపు ఆదాయం ఉన్న బలహీనవర్గాల వారి కుటుంబాల పిల్లలకు ఆరు శాతం సీట్ల కేటాయింపులుంటాయన్నారు. ఈ రిజర్వేషన్లలో విద్యార్థులు లేకపోతే వాటిని ఇతరులకు కేటాయిస్తారన్నారు. గిరిజన ప్రాంతాల్లో మొదట ఎస్టీ పిల్లలకు ప్రాధాన్యతను ఇస్తారని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని డిఇఒ రామారావు కోరారు.